క్లుప్తంగా

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో అడ్మిషన్లు ప్రారంభం

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జీహెచ్ఎం సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ, ఇంటర్ పూర్తి కాకుండా మధ్యలో బడి మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెన్త్‌లో ప్రవేశానికి 14ఏళ్లు, ఇంటర్‌లో ప్రవేశానికి 15 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. పదో తరగతికి గతంలో చదివిన పాఠశాల నుంచి రికార్డు షీటు గాని, టీసీ గాని, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటోలు, ఇంటర్‌కు పదో తరగతి మెమో, టీసీ, ఆధార్ కార్డుతో పాటు పాస్‌ఫోటోలు అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 8919350463 గాని, 9441237334 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవరకొండ : పట్టణంలోని 11కేవీ విద్యుత్ లేన్లను తాకుతున్న చెట్లను తొలగిస్తుండడంతో దేవరకొండ పట్టణంతో పాటు కొండభీమనపల్లి గ్రామంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ఖాజా జమీరొద్దిన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదా రులు సహకరించాలని ఆయన కోరారు.

కారు బోల్తా

చందంపేట : హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఐదుగురు శుక్రవారం నేరెడుగొమ్ము మండలంలోని వైజాగ్ కాలనీకి కారులో వెళ్తుండగా మండలంలోని బుగ్గతండా సమీపంలో కారు బోల్తా పడింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే కారులో నుంచి ఐదుగురిని సురక్షితంగా బయటకు తీశారు. దీంతో అందులో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని ఎస్ఐ రాజు తెలిపారు.

ఓటరు లిస్టు తయారీపై శిక్షణ

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు లిస్టు తయారీపై ఎంపీడీఓ కరుణాకర్ రావు శుక్రవారం అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల్లో కొత్త ఓటర్‌లిస్టు ఏ విధంగా తయారు చేసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోసిన బిన్ అహ్మద్, ట్రైనర్ ఉమా మహేష్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : ప్రయాణికులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే డిపో నుండి వివిధ పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు.ఈనెల 11 నుండి దేవరకొండ డిపో ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి కొండమల్లేపల్లి మీదుగా నాగార్జునసాగర్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ మేరకు బస్సులు నడుపుతామన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అంజినాయక్



కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గానికి చెందిన రమావత్ అంజినాయక్ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జె. కళ్యాణ్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవినాయక్‌లకు ఆయన కృజ్ఞతలు తెలిపారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి

దేవరకొండ : సీపీఎం సీనియర్ నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి తీరనిలోటని ఆపార్టీ దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, నాగటి నాగరాజు, పెరిక విజయ్, ఎండీ రహీం, ఇక్బాల్, బుడిగ వెంకటేష్, ఖమ్మంపాటి ఆంజనేయులు, తదితరులున్నారు.

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

నల్లగొండ టౌన్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఎఫ్‌సీఐ గోదాం ఎదుట నిరసన ప్రదర్శన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సలివోలు సైదాచారి, నరసింహ, నగేష్, శ్రీనివాస్, చంద్రమ్మ, పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



మిర్యాలగూడ టౌన్: టు కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు



నాగార్జునసాగర్: మొక్క నాటుతున్న ఎఫ్‌డీఓ సంగీత, తదితరులు

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వరంలో 25మొక్కల పెంపకం కార్యక్రమంలో పట్టణంలో వెంకరమణ రైస్ మిల్లు ఆధ్వర్యంలో 250 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, శ్రీనివాస్, లక్ష్మీకాంతంగుప్తా పాల్గొన్నారు.

స్వచ్ఛదనం – పచ్చదనంగా మార్చాలి

నియోజకవర్గాన్ని స్వచ్ఛదనంగా – పచ్చదనంగా మార్చాల్సిన అవసరం అందరిపై ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ 25వేల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, అధికారులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

మిర్యాలగూడ టౌన్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్ఎస్‌పీ క్యాంపు వరకు చేపట్టిన టు కే రన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, కొమ్ము శ్రీనివాస్,



హాలియా : చెత్త తొలగింపును పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి భిక్షపతి

శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, డీఈఈ వెంకన్న, మెప్మా టీఎంసీ బక్కయ్య, సీఓ శ్రీనివాస్, జవాన్ సాదిక్‌లతో పాటు ఉద్యోగులు నాగేశ్వర్, మౌలానా తదితరులున్నారు.

ప్రతి విద్యార్థి ఏడాదికో మొక్కనాటి పెంచాలి

నాగార్జునసాగర్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి ఏడాదికో మొక్క నాటి వాటిని సంరక్షించాలని అమ్రబాద్‌టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నాగార్జున సాగర్ డివిజన్ అధికారి ఎస్.సంగీత పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హిల్‌కాలనీలోని మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల విద్యాలయం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటి వాటిని పెంచకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రాఘవేందర్‌రావు పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు.

హాలియా : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఈఓ, అనుముల మండల ప్రత్యేక అధికారి భిక్షపతి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం అనుముల మండలంలోని



అడవిదేవులపల్లి : నీటి నిల్వలను తొలగిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పంగవానికుంటతండాలో నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ ముగింపులో భాగంగా గ్రామాల్లోని ప్రతీ వార్డుల్లో ఆరోగ్య సిబ్బంది పర్యటించి వ్యక్తిగత శుభ్రత, క్లీన్ అండ్ గ్రీన్, పిచ్చి మొక్కల తొలగింపు తదితర వాటిని చేపట్టారు. అదే విధంగా రోడ్లపై చెత్త ఉన్న ప్రాంతాల్లో డోజర్లతో తొలగించి వీధులను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

గుర్రంపోడు : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి వి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, ఎంఈఓ తరి రాము, కాంప్లెక్స్ హెచ్ఎం నోముల యాదగిరి, ఏపీఓ గోపాల్‌రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి సహకారం అందిస్తాం

మిర్యాలగూడ టౌన్ : పెరిక భవన నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఖమ్మం రోడ్డులోని పద్మావతి నగర్‌లో పెరికకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెరిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో కలిసిమెలసి సంఘం బలోపేతానికి కృషి చేసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ అంకతి సత్తమయ్య భవన నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్‌కు అయ్యే ఖర్చు తాను భరిస్తానన్నారు. ముందుగా భవన స్థల దాత పాకల ప్రభాకర్ దంపతులు, ఎ-1 కాంట్రాక్ట్ అంకతి సత్యమయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరరాఘవులు, పట్టణ అధ్యక్షులు బొలిశెట్టి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి వలిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్న, నిర్మాణ కమిటీ సభ్యులు వీరభద్రయ్య, మల్లయ్య, ఉపేందర్, పరశురాములు, కొనకంచి వెంకటేశ్వర్లు, నాగార్జున, సత్యనారాయణ, మల్లికార్జున్ తదితరులున్నారు.



పెరిక భవనం నిర్మాణాకి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



కొండమల్లేపల్లి : లబ్ధిదారులకు రుణమాఫీ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : బడుగు, బలహీన,అణగారిన వర్గాలతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రైతు రుణమాఫీ పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. రైతు రుణమాఫీ కాని రైతులు సంబంధిత వ్యవసాయఅధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో 57మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ రమేస్, ఏఈ భాస్కర్‌రావు, సంతోష్‌రెడ్డి, నాయకులు రి వేమరరేఎడ్డి, శ్రీధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, మాధవరెడ్డి, యుగంధర్‌రెడ్డి, పాల్గొన్నారు.



పెండ్లిపాకల రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం

ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెండ్లిపాకల రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు ఎమ్మెల్యే నీటిని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ రమేష్, ఏఈ భాస్కర్‌రావు, ఏఈఈ సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు విఫలం



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్

మిర్యాలగూడ : గిరిజనుల హక్కుల పరిరక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని గురుకు పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మాణాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి వారి హక్కులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, వినోద్‌నాయక్, ఎర్రనాయక్, శ్రీనునాయక్, నాగేశ్వర్‌రావు, విజయ్, దయానంద్, రాజు, వీరన్న పాల్గొన్నారు.

హాలియా : గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలోని త్రివేణి ఒకేషనల్ కాలేజీలో ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని



పెద్దవూర : ఆదివాసీ వేషధారణలో విద్యార్థులు

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు ముని నాయక్, శివాజీ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్‌నాయక్. ఎల్ఎస్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హరినాయక్, హాలియా పట్టణ అధ్యక్షుడు అశోక్ నాయక్, మండల అధ్యక్షుడు కొర్ర రాజు నాయక్, లాలూ సుందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసి దినోత్సవం

పెద్దవూర: ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఆదివాసీల జీవన విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఆదివాసీల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డీ.బాలోజీనాయక్, వసతిగృహ సంక్షేమ అధికారులు కొల్లు బాలకృష్ణ, అహల్యా, శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయులు కృష్ణ, షబ్బీర్, సురేందర్, శ్రీనునాయక్, సైదులు, సంధ్య, షాహీన్‌బేగం, శాంతి, ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామ సమీపంలోని వంతెనపై శుక్రవారం విద్యుత్ తీగ పడింది. విద్యుత్ తీగ పడిన సమయంలో రోడ్డుపై రెండు ద్విచక్రవాహనాలు వెళ్తున్నాయి. వారికి పది మీటర్ల దూరంలో ఉండగా ఒక్కసారిగా 11కేవీ విద్యుత్ తీగ మంటలు చెలరేగి తెగి రోడ్డుపై పడింది. కొంచెం అయితే వారిపై పడి ప్రాణనష్టం జరిగేది. రోడ్డుకు అడ్డంగా పడటంతో అక్కడ ఉన్న వాహనదారులు సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేయించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు.



బట్టుగూడెం వంతెనపై తెగిపడిన విద్యుత్ తీగ

చదువు.. జీవితాలను మార్చేస్తుంది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్య చాలా విలువైనదని, అది జీవితాలనే మార్చేస్తుందని మండల నోడల్ అధికారి కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్, టీచర్లు విజయలక్ష్మి, లింగమ్మలను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. చదువుతో మనోవికాసం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అల్వాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేసిన రాపోలు పరమేష్, ఇతర ఉపాధ్యాయులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల హెచ్ఎం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

సక్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పెంకీసు .పాపిరెడ్డి, ఉపాధ్యాయులు కొంగరి సత్యనారాయణ, సైదిరెడ్డి, రామాంజిరెడ్డి, జానీబాషా, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ క్రైం, ఈవ్‌టీజింగ్‌లపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని జప్తివీరప్పగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో సైబర్ క్రైం, ఈవ్‌టీజింగ్‌లపై విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం ఎస్ఐ కోటేశ్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, సైబర్ క్రైం నేరాలు చిన్నపిల్లల ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కొత్త వ్యక్తులు, పరిచయం లేని వ్యక్తులు ఎవరైనా తినుబండారాలు ఇస్తే తీసుకొవ్వ ని, వారి వాహనాలపై ఎక్కకూడదని వివరించారు. ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా నిందుతులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, ఒట్టె మాధవి, నారాయణ, చంద్రకళ, రవి తదితరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

టీపీయూఎస్ నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడిగా రమేష్



చందంపేట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడిగా అప్పం రమేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీయూఎస్ కృషి చేస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు లెండాల వినోద్, మండల బాధ్యులు కల్లాల సంతోష్‌రెడ్డి, రేణికుంట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

వేములపల్లి(మాడుగులపల్లి): మాడుగులపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని అన్నారు. శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



హాలియా : పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

హాలియా : పట్టణంలోని మహిళలు నాగ పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు మహిళలు తెల్లవారుజామున వెళ్లి ఆలయం సమీపంలో ఉన్న పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు ఉన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా మహిళలు పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పుట్టల వద్ద పాలు, గుడ్ల, పండ్లు, పూలు సమర్పించుకున్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



మిర్యాలగూడ : దామరచర్లలో విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకుగాను దామరచర్ల మండల సీపీఎం, సీఐటీయూ, వ్యవసాయ, కార్మిక, గిరిజన సంఘం నాయకులు శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్‌నాయక్ పాపానాయక్, శ్రీను నాయక్, విజయ్ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో

మిర్యాలగూడ అర్బన్ : కేరళ రాష్ట్రం వాయునాడు వరద బాధితులను ఆదుకునేందుకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాల సేకరణ చేట్టాలరు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ మాట్లాడారు.

వేములపల్లి (మాడుగులపల్లి) : ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు మాడుగులపల్లి సీపీఎం నాయకులు శుక్రవారం విరాళాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, శ్రీకర్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, భూపతిరెడ్డి పాల్గొన్నారు.

'పీఆర్‌టీయూ కృషితోనే బదిలీలు, ప్రమోషన్లు'

గుర్రంపోడు : ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు పీఆర్‌టీయూ కృషితోనే సాధ్యమయ్యాయని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు. పీఆర్‌టీయూ సంఘం సభ్యత్వ పక్షోత్సవాల్లో భాగంగా ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వాయి, ఎస్సీ కాలనీ పాల్వాయి, కాల్వపల్లి, శాఖాజీపురం, మక్కపల్లి, జెడ్పీహెచ్ఎస్ పాల్వాయి పాఠశాలల్లో సభ్యత్వాల నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ గౌస్‌మొయినుద్దీన్, తీగల యాదయ్య, వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత హాస్టళ్ల ఏర్పాటుకు కృషి

మిర్యాలగూడ అర్బన్: డెఫ్ అండ్ డంబ్ కళాశాలలో చదివే అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా సొంత హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర దివ్యాంగ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డెఫ్ అండ్ డంబ్ కళాశాలను ఆయన సందర్శించి అక్కడి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

హాలియా : పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆ సంఘం నాయకులు పరిశీలించారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

దేవరకొండ : జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాదులు అమృతరావు, కవితలపై దాడిని నిరసిస్తూ న్యాయవాదులు చేపట్టిన విధుల బహిష్కరణ శుక్రవారం రెండో రోజు కొనసాగింది. దేవరకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు బయట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రవరప్రసాద్, వనం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, చెనగాని అశోక్ గౌడ్, ఉమామహేశ్వర్, వనం జగదీష్, జున్ను ఇద్దయ్య, ఎర్ర కృష్ణ, యాదయ్య, ఆంజనేయులు, సాయి, సురేష్, శ్రీనివాస్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు పెట్టుబడి దారులకు అప్పగించొద్దు

మిర్యాలగూడ టౌన్ : వక్ఫ్‌బోర్డు భూములను పెట్టుబడిదారులకు అప్పగించొద్దంటూ శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయ డీఏఓ సాదత్‌కు ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలో మార్పు అనేది రాకుంటే ఉద్యమిస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ సైదానాయక్, రత్నం , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాంబాబు తదితరులున్నారు.